మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్యే వివేకానందగౌడ్

కుత్బుల్లాపూర్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అన్నారు. పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంక్షేమ సంఘం నేతలు, ప్రజాప్రతినిధులు సమర్పించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు.

- కొంపల్లి మున్సిపల్ పరిధిలోని అపర్ణ కాలనీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ మొత్తం జామ్ కావడంతో కంటిమీద కునుకు లేకుండా పోతుందని సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంగీతారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్థానికంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ సాఫీగా వెళ్లకుండా అడ్డుగా ఉన్న గోడలను తొలగించాలని కోరారు. సమస్యను పరిష్కరించాలన్నారు.


డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న అపర్ణ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజాంపేట్ : సీపీఎం రాష్ట్ర 4 మహాసభలను ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామయ్య తెలిపారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ సందరయ్య భవన్‌లో మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25న జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఎస్.బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

నిజాంపేట్ : అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 12వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ ఎదురుగా కేఎఫ్‌సీ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్, వెంకటరాయనగర్ కాలనీ నుంచి ఇందిరమ్మ కాలనీ ఫేజ్1 వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్3లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్, సాయినాథ్ నగర్ కాలనీ శివాలయం వద్ద బాక్స్ డ్రెయిన్, టాయిలెట్స్ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ఎక్కడా కూడా రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. పనుల్లో నాణ్యతను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రాజేశ్వరి చౌదరి, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, ఎన్‌ఎంసీ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్ల నాగేష్ చారి, ఆవుల జగన్, జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తలారి సాయి, వర్మ తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్

సీసీ కెమెరాలతో మరింత భద్రత


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ నరసింహ

జగద్గిరిగుట్ట: సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పెరుగుతుందని సీఐ నరసింహ అన్నారు. గురువారం షిర్డీహిల్స్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల నగరంలోని ఆలయాల్లో జరిగిన ఘటనలతో ఉద్రిక్తతకు దారి తీశాయని, చాలా కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో సీసీ ఫుటేజీలు దోహదపడ్డాయన్నారు. ఆలయ కమిటీకి పోలీసుల నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యపై ఉప కమిషనర్‌కు వినతి

రంగారెడ్డినగర్: అధ్వానంగా మారిన రోడ్లను పునరుద్ధరించాలని రంగారెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురువారం గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ.. జలమండలి ఆధ్వర్యంలో గిరినగర్‌లో తవ్విన రోడ్డును గత సంవత్సరం కాలంగా పునరుద్ధరించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్వరితగతిన టెండర్లు పిలిచి రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉస్మాన్, శ్రీనివాస్, వెంకటేష్, ఆరిఫ్ పాల్గొన్నారు.



జలమండలి ఎన్నికల్లో గెలిపించాలి


కార్మికులతో యూనియన్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ తదితరులు

చింతల్: కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ డివిజన్ జలమండలి కార్యాలయంలో యూనియన్ ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్లతోనే కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, జలమండలిలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. జలమండలి ఎన్నికల్లో తమ యూనియన్‌ను బలపరిచి గెలిపించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో యూనియన్ నాయకులు రాజిరెడ్డి, జహంగీర్, శ్రవణ్, రాఘవేంద్రరాజ్, శేఖర్, రిజ్వాన్, మహేష్‌దాస్, రజనీకాంత్, బాలకృష్ణ కార్మికులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో ముగ్గుల పోటీలు

హాజరైన 16 విభాగాల మహిళా ఉద్యోగులు

సాక్షి, సిటీ బ్యూరో: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను పెంపొందించుకొనుటకు కలెక్టర్ కార్యాలయంలోని అన్నీ విభాగాల మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 16 విభాగాలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా పంచాయితీ శాఖ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. జిల్లా అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ముగ్గులను పరిశీలించి మొదటి ప్రాధాన్యతలో పశుసంవర్ధక శాఖ, రెండో ప్రాధాన్యతలో రెవెన్యూ శాఖ, మూడో ప్రాధాన్యతలో గ్రామీణాభివృద్ధి సంస్థలకు విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కంపులో కళాశాల!


చెత్త డంపింగ్ యార్డు పక్కనే ఉన్న కళాశాల భవనం

నిజాంపేట్ కార్పొరేషన్‌లోని చెత్త డంపింగ్ కేంద్రాన్ని తరలించకపోవడంతో గురుకుల మహిళా డిగ్రీ కళాశాల భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. సొంత భవనం పూర్తైనా లక్షలు చెల్లించి అద్దె భవనంలోనే కళాశాల కొనసాగుతుంది. బాచుపల్లి మండలంలో సర్వే నెంబర్ 186లో ప్రభుత్వం నాడు నాలుగు ఎకరాల స్థలాన్ని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ నూతన భవనం కోసం కేటాయించింది. డంపింగ్ కేంద్రం పక్కనే కళాశాల భవనం నిర్మించడంతో డంపింగ్ కేంద్రాన్ని తరలించాలని ప్రిన్సిపాల్, కాలనీ వాసులు ఉన్నతాధికారులకు విన్నవించారు. అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ కేంద్రాన్ని తరలించి కళాశాల భవనాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు.

- డంపింగ్ యార్డు పక్కనే గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ నిర్మాణం
- ప్రారంభానికి నోచుకోని వైనం
- తరలించాలని ప్రిన్సిపాల్, స్థానికుల వినతి

నిజాంపేట్: సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ భవన నిర్మాణానికి హెచ్ఏఎల్ సీఎస్ఆర్ ఫండ్స్ సుమారు 22 కోట్లు మంజూరు చేసింది. 2022లో కాలేజీ భవనం కోసం గురుకుల సెక్రటరీ రోనాల్డ్‌రాస్ ఆధ్వర్యంలో శంకుస్థాన చేశారు. ప్రభుత్వం గురుకుల కళాశాలను ఏర్పాటు చేసినప్పటి నుంచి మొదట జగద్గిరిగుట్టలో, ప్రస్తుతం శామీర్‌పేట్‌లో అద్దె భవనాల్లో కొనసాగుతుంది. బీఎస్సీ, బీకాం కోర్సుల్లో సుమారు 840 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ఈ కాలేజీ అద్దె భవనం కోసం సుమారు రూ.12 లక్షల వరకు చెల్లిస్తుంది. బాచుపల్లిలోని సొంత భవనం పూర్తై కూడా సమారు నాలుగు నెలలు అవుతుంది. కాలేజీ పక్కనే డంపింగ్ యార్డు ఉండటంతో కాలేజీని ప్రారంభించడం సాధ్యం కావడం లేదు. ఇటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇక్కడ ఉన్న చెత్త డంపింగ్ యార్డును తొలగించడం లేదని గురుకుల సొసైటీ అధికారులు పేర్కొంటున్నారు.


ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కళాశాల

డంపింగ్ యార్డుతో అందరికీ ఇబ్బందే

డంపింగ్ యార్డు సమస్యతో పరిసర ప్రాంత ప్రజలకు అందరికి ప్రతి నిత్యం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. యార్డు పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూం వాసులకు, తెలుగు యూనివర్సిటీ విద్యార్థులకు, శివాజీ నగర్, సాయినగర్, ఆదిత్యగార్డెన్స్, రాజీవ్ గృహకల్ప, జర్నలిస్ట్ కాలనీ, హిల్ కౌంటీ, స్ప్రింగ్ విల్లాస్ కాలనీ ప్రజలతో పాటు ప్రస్తుతం నూతనంగా నిర్మాణం పూర్తి అయిన డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సైతం ఇబ్బందులు ఎదురు కానున్నాయి. డంపింగ్ యార్డు పక్కనే ఆనుకుని కాలేజీ నిర్మించడంతో గురుకుల అధికారులు ప్రారంభోత్సవం చేయడానికి సంకోచిస్తున్నారు. విద్యార్థులకు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని కోరుతున్నారు.

డంపింగ్ యార్డు తొలగిస్తే షిఫ్ట్ అవుతాం

డిగ్రీ కాలేజీ పనులు పూర్తయ్యాయి. అద్దె భవనంలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలేజీ పక్కనే ఉన్న డంపింగ్ యార్డు తొలగిస్తే వెంటనే కాలేజీని బాచుపల్లికి షిఫ్ట్ చేస్తాం. ఈ విషయంపై ఇప్పటికి ముగ్గురు కమిషనర్లకు లెటర్ రాశాను. జిల్లా కలెక్టర్‌కు సైతం సమస్యను వివరించాం. వెంటనే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డును తొలగిస్తే కాలేజీ ప్రారంభం అవుతుంది.

– డా.ఇష్రత్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

నెల రోజుల్లో తరలిస్తాం

చెత్త తరలింపు టెండర్ పూర్తైంది. నెల రోజుల వ్యవధిలో చెత్త మొత్తం క్లియర్ అవుతుంది. అనంతరం డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి శాశ్వతంగా తరలించి డిగ్రీ కాలేజీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. ఈ సమస్యపై కాలేజీ ప్రిన్సిపాల్‌తో పాటు వివిధ కాలనీ ప్రజలు, డబుల్ బెడ్ రూం వాసులు సైతం పలు మార్లు వినతిపత్రం ఇచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

– సాబేర్ అలీ, కమిషనర్ నిజాంపేట్



నిర్మాణాలు కొనసాగితే కూల్చి వేయాలి

జగద్గిరిగుట్ట : ఇటీవలే జగద్గిరిగుట్ట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ భూములు, పరికిచెరువు కబ్జాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. బుధవారం హైడ్రా కార్యాలయంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం నిర్వహించి ఆరా తీశారు. దేవాలయ భూములు ప్రభుత్వానికి సంబంధించినవని, ఏ వ్యక్తికో, ఏ సంఘానికి చెందినవి కావన్నారు. కట్టుకున్న గోడల వల్ల కొంతమంది ఆ భూములు తమకి చెందినవిగా భావించి కమర్షియల్‌గా ఉపయోగించుకుంటూ లబ్ధి పొందుతున్నారని, వాళ్లు ఏర్పాటు చేసుకున్న గోడలను తీసివేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. అదేవిధంగా పరికిచెరువును ఎట్టి పరిస్థితుల్లో పరిరక్షించుకోవాలని, అక్కడ కొత్తగా ఎటువంటి నిర్మాణాలను చేపట్టకూడదని, ఒకవేళ చేపడితే వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా కార్యవర్గ సభ్యులు

కుత్బుల్లాపూర్: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడైన జగద్గిరిగుట్టకు చెందిన శివరాత్రి యాదగిరి గురువారం పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఫిబ్రవరి 4వ తేదీన నిర్వహించనున్న మండలస్థాయి స్పోర్ట్స్ మీట్‌కు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తన పూర్తి సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురామ్‌గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

జగద్గిరిగుట్ట: చింతల్, పద్మా నగర్ ఫేజ్ 2 తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల టర్నింగ్‌లో 2 నెలల క్రితం మ్యాన్‌హోల్ గ్రిల్ ఏర్పాటు చేశారు. భారీ వాహనాలు ఈ రోడ్డులో వెళ్లడంతో మ్యాన్‌హోల్ గ్రిల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ

కుత్బుల్లాపూర్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం కొంపల్లి మున్సిపల్ పరిధిలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రజలకు వివరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తుదారుల జాబితాన్ని చదివి వినిపించారు. అనంతరం జాబితాలో లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని 13, 15,17 వార్డులలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 14, 16, 18 వార్డుల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వార్డు సభలు కొనసాగాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కౌన్సిలర్లు సన్న రవియాదవ్, చింతల లక్ష్మి, చింతల రవీందర్, దుప్పు కిరణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీహరి

వార్డు కార్యాలయం వద్ద బీజేపీ నిరసన



సుభాష్‌నగర్: సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లోని వార్డు కార్యాలయాన్ని గురువారం బీజేపీ నాయకులు పరిశీలించారు. వార్డు కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చంది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా పాలన సందర్భంగా గ్రామ సభలు నిర్వహిస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ పరిధిలో గ్రామ సభలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలు పనులు మానుకుని దరఖాస్తులు చేసుకోవడానికి వార్డు కార్యాలయానికి వస్తే తీసుకోవడానికి వార్డు సిబ్బంది నిరాకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో దరఖాస్తులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పత్తి రఘుపతి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సంగీత పాత్ర, మాసాని రమేష్, రవి నాయక్, గణేష్ పాత్ర, సిద్ధార్థ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ సుధాకర్

నిజాంపేట్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని కార్పొరేటర్ కాసాని సుధాకర్ అన్నారు. గురువారం బాచుపల్లి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన వార్డు సభలో మాట్లాడారు. రేషన్ కార్డులు, ఇండ్లు లేని వారు వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు సలీం, చంద్రగిరి సతీష్, దుసకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలి


సుభాష్‌నగర్‌లో నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కూన శ్రీశైలంగౌడ్


వెంకట్రామిరెడ్డినగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి భారత జాతిని విముక్తి చేయడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. నేటి తరం యువత నేతాజీని ఆదర్శంగా తీసుకుని తమ వంతు బాధ్యతగా దేశ సేవకు ముందుండాలని కోరారు.


దూలపల్లిలో దుర్గా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

30న డబుల్ బెడ్ రూమ్ షాపుల వేలం పాట

సుభాష్‌నగర్: దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం ఈ నెల 30న వేలం ఉంటుందని అసోసియేషన్ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాట అధికారుల సమక్షంలో జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు డబుల్ బెడ్ రూమ్ సముదాయం సొసైటీ సభ్యులను ముందస్తుగా సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 9618240980లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు


సుభాష్‌నగర్: ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువును తాత్కాల్ స్కీమ్ కింద మరొకసారి పొడిగించినట్లు స్టేట్ డైరెక్టర్ శ్రీహరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు తాత్కాల్ అడ్మిషన్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అడ్మిషన్ కోసం కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పిడమర్తి ఉపేందర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ : మయూరి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారి ఏఈ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. 11కేవీ మయూరి నగర్ ఫీడర్‌లో వృద్ధాశ్రమం, మయూరి నగర్, ఎస్‌బీఐ బ్యాంక్ రోడ్డు, విజేత సూపర్ మార్కెట్ రోడ్డులో ఉదయం 2 నుంచి 5 గంటల వరకు అలాగే 11కేవీ గోకరాజు రంగరాజు ఫీడర్‌లో గోకరాజు కళాశాల రోడ్డులో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారు.

చింతల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉ.10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో సరఫరాను నిలిపివేస్తున్నట్లు బోయిన్‌పల్లి ఏడీఈ శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ ప్లాసి లైన్ ఫీడర్ పరిధిలో ప్లాసి లైన్ బోయిన్‌పల్లి మెయిన్ రోడ్డు, ఆర్ఆర్ నగర్ రోడ్డు నంబర్ 1, 10, బోయిన్‌పల్లి చెక్ పోస్ట్, కరెంట్ ఆఫీస్, హోండా షోరూం, శ్రీసాయికాలనీ, శారద గ్రూప్, ఆర్మోర్ భవన్, ఎంబీఎం ఎస్టేట్, నందమూరినగర్, మెట్రో స్టేషన్, సాయిబాబా టెంపుల్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిన్న తోకట్ట సబ్‌స్టేషన్ పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, గ్రీన్ వ్యూ ఎన్‌క్లేవ్, ఫరీద్‌నగర్, మనోవికాస్‌నగర్, రిలయన్స్ విల్లా మార్ట్, రాయల్ ఎన్క్లేవ్, ఎస్‌బీఐ కాలనీ, అరుణ్ వ్యాలీ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారుల సహకరించాలని ఏడీఈ కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్‌లో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 63 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



నిజాంపేట్ : కృష్ణాజిగూడెంకు చెందిన ప్రియాంక జనగామ మెడికల్ కాలేజీలో చదువుతోంది. ఎంబీబీఎస్ చదువు పూర్తి చేయడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయాన్ని ప్రగతినగర్‌లోని సీతారామాంజనేయ ఆలయ కమిటీ సభ్యులకు వివరించి సాయం చేయాలని కోరింది. దీంతో గురువారం ఆలయ కమిటీ చైర్మన్ చల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 వేల చెక్కును అందజేశారు. ఆలయ కమిటీ జనరల్ సెక్రటరీ ధనరాజ్, జాయింట్ సెక్రటరీ రాములు, వెంకట్‌రెడ్డి, తులసిదాస్, రవీందర్, అరవింద్, భాస్కర్, శ్యామల, విశ్వేశ్వరి, జయ, అరుణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

కుత్బుల్లాపూర్: రానున్న కాలంలో స్వచ్ఛంద సంస్థలు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ' ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల నిర్వహణతో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అధ్యక్షులు విజయ్ కుమార్, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, 126 డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాజిత్, హార్ట్ టూ హెల్ప్ రవి నాయక్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.